జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: [illegible] సంచిక [illegible]
10-6-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు — మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

నిష్క్రమణకై జలగం నిరీక్షణ!

అసెంబ్లీ ఆవరణంలో శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ పెట్టిన కేసులో స్పష్టమైన సాక్ష్యాధారాలున్నాయని హైకోర్టు తీర్పు ఇవ్వడం, ఆర్థిక సంక్షోభం, విద్యుత్ కొరతవంటి కారణాలవల్ల రోజు రోజుకు ప్రతిష్ఠను కోల్పోతున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రస్తుతం నిలదొక్కుకుని తిరిగి బలాన్ని పుంజు

హైదరాబాదు లేఖ

కుంటున్నారు. కాంగ్రెస్ వారిలో తీవ్ర అనైక్యత, ముఠా తగాదాలలో వారు కొట్టుకోవడం, ఇందుకు కారణమని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.

ఎవరెంత విమర్శించినప్పటికీ ఏడు రోజులపాటు రంగరంగ వైభోగంగా మహానాడు సభలు జరిపి ప్రజల దృష్టిని ఆకర్షించి తన ఇమేజిను పునరుద్ధరింప జేసుకోవడంలో ఆయన సఫలీకృతమయ్యారు పలువురు మంత్రులు వద్దని చెప్పినప్పటికీ ఏడురోజులపాటు సభలు జరపడానికి శ్రీ రామారావు నిర్ణయం తీసుకోవడంలో అంతర్యం ఇదేనని అంటున్నారు. మహానాడు సభలో కన్పించిన ఉత్సాహంతో ఇప్పుడు ముఖ్యమంత్రి మంత్రుల దండును వెంట వేసుకొని మరోసారి ఏడురోజులపాటు ఉత్తరాదిన ఉపఎన్నికల ప్రచారానికి వెళ్ళడం కూడా ఆయనకు మరింత ప్రచారాన్ని, పలుకుబడిని కల్పించి పెరుగుతుందని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

ఇక పోతే ప్రధాన ప్రతిపక్షపార్టీగా కాంగ్రెస్ పరిస్థితి నానాటికీ దిగజారుతున్నది. శ్రీ రామారావుపైన హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రజలదగ్గరకు తీసుకొనివెళ్ళి ఆయనకు వ్యతిరేకంగా ఆందోళనచేసి పార్టీని బలపరచుకోవడానికివచ్చిన సువర్ణావకాశాన్ని కాంగ్రెస్‌వారు చేజేతులా వదులుకున్నారు అన్నివర్గాలవారిని కలుపుకోలేనిస్వభావంవున్న శ్రీ వెంగళరావుకు ఇందుకు ఎంత బాధ్యతవుందో పి. సి. సి. అధ్యక్షుడిని మార్చాలంటూ అసమ్మతి ఉద్యమాన్ని నడుపుతున్న శ్రీ విజయ భాస్కరరెడ్డికీ, ఆయన బృందానికికూడా అంతే బాధ్యతవుంది.

శ్రీ జలగం వెంగళరావును పదవి నుంచి తొలగించడంలేదనే అక్కసుతో అసమ్మతివాదులు ఏకంగా పార్టీకే ఎసరు పెడుతున్నారు. జంటనగరాల సిటీ సమస్యపై రాష్ట్రప్రభుత్వం వైఖరిని దుయ్యబట్టేందుకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన బహిరంగసభలో అసమ్మతి వర్గం నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి శ్రీ వెంగళరావును, కాంగ్రెస్‌అధిష్ఠానవర్గాన్నినిరంతరం రాజకీయవర్గాలవారు విస్తారంగా చెప్పుకుంటున్నారు. శ్రీ విజయభాస్కరరెడ్డి అంతటిలో ఆగకుండా శ్రీ ఎన్. టి. రామారావుపైన శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ కేసు పెట్టడాన్నికూడా విమర్శించడం, స్వార్థం కోసం కాంగ్రెస్‌వారు ఏపనైనా చేయగలరు అని చెప్పడానికి నిదర్శనమని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇదిలా వుండగా ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్‌లో మరోకుంపటికూడా వెలిసింది. కాంగ్రెస్‌లోని రెడ్లు, ఇతరుల అగ్రవర్ణాల వారు ఇన్నాళ్ళు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవినిగాని, పి. సి. సి. పదవినిగాని బి. సి, ఎస్. సి. మైనారిటీ వర్గాలవారికి ఇవ్వకుండా చేశారని ఈసారైనా ఇవ్వకపోతే కాంగ్రెసుకు పుట్టగతులుండవని ఆ వర్గాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఒక సమావేశంపెట్టి హెచ్చరించడం విశేషం. హరిజనులకు రెండుసార్లు పి సి సి పదవిఇచ్చినా పూర్తికాలం కొనసాగనీయలేదని అంటూ ఈసారి బి.సి.లకు పదవి ఇవ్వాలనికూడా ఆ వర్గంవారు అంటున్నారు.

పరిషత్‌లో పార్టీ ఓడిపోయిన తర్వాత కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించక పోవడంవల్ల ఇదంతా జరిగిందని పలువురి అభిప్రాయం.

అధిష్ఠానవర్గం వైఖరిపట్ల శ్రీ జలగం వెంగళరావుకూడా అసంతృప్తితోవున్నట్లు తెలుస్తున్నది. అటు జరిగితేంది పార్టీని నడిబజారులోకి ఈడుస్తున్న అసమ్మతి వాదులపై చర్యతీసుకోవడంగాని, ఇటు

అధిష్ఠానవర్గం అలుసు చూసుకొని పార్టీకే ఎసరు పెడ్తున్న అసమ్మతీయులు!

ఎవరెన్ని చెప్పినప్పటికి రాష్ట్రకాంగ్రెస్ పార్టీ ఇప్పుడు దయనీయమైన పరిస్థితిలో ఉందని అంటే అతిశయోక్తికాదు. నాయకులలో పాతుకొనిపోయిన అసమ్మతివాదత్వం, క్రమశిక్షణా రాహిత్యం జబ్బు, పార్టీని పీల్చివేస్తున్నది. రాష్ట్రంలో పార్టీ ఈ పరిస్థితికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వైఖరి కూడా కారణమని చెప్పకతప్పదు. ఆంధ్ర అధ్యక్షపదవిలోవున్న తమను గట్టిగా బలపరచడంగాని చేయకపోవడంతో పదవిలో కొనసాగకూడదనే ఆయన భావిస్తున్నారు. ఇక పోతే ప్రధాని అందుకు ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా అని చెప్పల్లో కాళ్ళు పెట్టుకొని మరీ కూర్చున్నారు. ★

అవంతి స్కూటర్లు మొపెడ్స్ వాడకందార్లకు శుభవార్త



AVANTI GARELLI Mopeds
Helping People Move Freely.

కంపెనీ ఇంజనీర్ మరియు టెక్నీషియన్స్‌చే
మీ వాహనములకు
ఫ్రీ చెకప్
9-6-88 తేది నుండి 12-6-88 వరకు

స్థలము :
షా & బ్రదర్స్
అవంతి డీలర్
నం. 1 ఆచారివీధి, నెల్లూరు
ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోండి.

అవంతి స్పేర్ పార్ట్స్ మా వద్ద లభించును



జమీన్‌రైతు మేనేజింగ్ ఎడిటరు వెల్లూరు శ్రీరామమూర్తి నుండి రామానాయుడు అవార్డు అందుకొంటున్న డాక్టర్ దాసరి నారాయణరావు; సభలో ప్రసంగిస్తున్న నేదురుమల్లిజనార్దన రెడ్డి, ఎం. ఎస్. రెడ్డి; చిత్రంలో సంపాదకులు దోలేంద్రప్రసాద్, మేనేజర్ పసుమాలికూడా వున్నారు.

ఉద్యమం ఊపిరి అయితేనే పత్రికలు చిరంజీవులౌతాయి!

జమీన్‌రైతు రామానాయుడుగారిఅవార్డు ఈ విధాని 'ఉదయం'దినపత్రిక ప్రధాన సంపాదకులు డాక్టర్ దాసరి నారాయణరావుగారు స్వీకరించారు. జమీన్‌రైతు మాసపత్రిక. 'ఉదయం' రామోజీరావు, ఆంధ్రపత్రిక' శివలెంక రాధాకృష్ణలను ఉదహరిస్తూ సత్కరించాము.

సాధారణంగా రామానాయుడు జయంతి సభలు నిరాడంబరంగా, జమీన్‌రైతు పాఠకులు, అభిమానులకే పరిమితంగా, 'ఆకరమిల్' స్టాయిలో జరుగుతుంటాయి. కానీ ఈ సారి జమీన్‌రైతు అభిమానులకంటె మిన్నగా దాసరి అభిమానులు హాజరై సభావరదానికి నిండుదనం తెచ్చారు.

మద్రాసునుంచి రావడంలో కాస్తు ట్రబులిచ్చి దాసరి నారాయణరావు గంట ఆలస్యంగా వచ్చాడు. రావడమే ఆలస్యం. 7-30 కి సభ ప్రారంభమైంది. జమీన్‌రైతు మేనేజింగ్ ఎడిటరు శ్రీ వెల్లూరు శ్రీరామమూర్తి రాయిత స్వాగతంతోడు. దినపత్రికలమధ్య పోటిని, చిన్నపత్రికల పాట్లను సమగ్రంగాసమీక్షించారాయన తన

—కొనవ 8వ పేజీలో

రామానాయుడు జయంతి

అనతి స్మృత్యంత సన్మాన ప్రగతిల లలో దాసరి నారాయణరావు పర్యాలగవాడు. రామానాయుడు అవార్డు ప్రదాన మందుకున్న పత్రికాధిపతులలో ఆయన

పునశ్చరణం

ఒక్క చికాగో ఏమిటి

ఈనాటికి చికాగోలో ఒక మిత్రుని ఇంట 'జమీన్‌రైతు' చూచి ఒక మంచి కేంద్రం నుంచి వెలువడుతున్న ఆ పత్రిక పాఠకులు ఇంత దూరానకూడా వున్నందుకు ఎంతో సంతోషం కలిగిందని మొన్న 9 వ తేది రామానాయుడు జయంతి సభలో వుపన్యసించా డాక్టర్ దాసరి నారాయణరావుగారన్నాడు. అటువంటి అభిమానులైన పాఠకులుండబట్టే జమీన్‌రైతు అరవయ్యో పిడికి చేరుకోబోతున్నదనికూడా ఆయన న్నాడు.

రామానాయుడు అవార్డు ప్రదానానికి నారాయణరావుగారిని పిలిచినప్పుడు 'జమీన్‌రైతు'ను గూర్చి అంతగా తెలియని ఓ యువకుడు ఏమి మాట్లాడుతారు అని పించింది. కాని ఆయన 'జమీన్‌రైతు' ఆయువుపట్టు అయిన విషయాన్నే ప్రగాఢంగా గతించారు. పత్రిక పేరు ప్రతిష్టలు కేవలం సర్కులేషన్ మీద ఆధారపడి వుండవు; దానికుండే పాఠకులు ప్రధానం. దానికుండే వాణి ముఖ్యమనేది జమీన్‌రైతు విషయంలో నిజం.

'జమీన్‌రైతు'ను జిల్లావార్తల కోసం వెల్లూరియుడు దేశంలోనేడుప్రపంచంలో ఎక్కడున్నా సాధారణంగాతెప్పిస్తుంటాడు.

—కొనవ 10 వ పేజీలో

విదేశీయానం - సునాయాసం

మీ విదేశీ యానాన్ని సుగమం చేసేందుకు మీరు కనీవినీ ఎరుగని రీతిలో సులభ వాయిదా పద్ధతులపై సింగపూర్, కౌలాలంపూర్, బాంకాక్ టూర్లకు వివిధ గ్రూపులు, స్కీములు ఏర్పాటుచేయుచు, 9-6-1988నుండి మీముందుకు వస్తున్నారు

R. R. TRAVELS (Pvt.) LIMITED

16/567 R. R. Street, Opp. Nartaki Theatre, Nellore-524 001 PHONE : 4902

With best compliments

Singapore Airlines
Mount Road
MADRAS-2

Venumbaka & Brothers
NELLORE

Hotel Murali Krishna
A/C
Near Madras Busstand
NELLORE

Nirmala Bar & Restaurant
R.R. Streat
NELLORE

A.P. Tourism
Development Corporation
Govt. of. A.P Hyderabad

Srinivasa Tractor Spares
Trunk Road
NELLORE

Anand Shoe Mart
Trunk Road
NELLORE

Stic Travels (Pvt) Ltd
Nungambekam High Road
MADRAS-34

M.S. Reddy & Brothers
Fish Exporters
Mulapet - NELLORE

Malasia Airways
Mount Road
MADRAS-2

Rajesh Electricals
OPP. Vinayaka Theatre
NELLORE

R.R. Enter Prises
16/567 R.R. Street
NELLORE

Ramaleela Entre Prises
Elegent Exports
Saraswati Nagar
NELLORE

జె.యల్. నారాయణ అండ్ కో
సిల్వర్ కాంప్లెక్స్
కావలి-నెల్లూరు

ARCHANA 533-88 NELLORE

జమీన్‌రైతు

నగ్జలైట్ సమస్య

నగ్జలైట్ బెడద మరలా క్రమంగా తీవ్రమవుతున్నది; ప్రస్తుతం ఏడు జిల్లాలలో వీరి ప్రభావం ముమ్మరంగా వున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వం పేరుపేరుగా లెక్కపెట్టేటోగా చాపక్రింద నీరువలె అది దాదాపు అన్ని జిల్లాలకు వ్యాపించినా ఆశ్చర్యంలేదు.

నగ్జలైట్ వుద్యమ లక్ష్యాలకు, విధానాలకు అప్పటికి ఇప్పటికి ఎంతో తేడావుంది. నగ్జలైట్లుకూడా పూర్వం వున్నంత సంఘటితంగా ఇప్పుడులేరు. ఇతర రాజకీయ పార్టీలవలె వారూ చీలిపోయారు. అయినా వున్నవాటిలో ఒక్కసంఘం మాత్రం పకడ్బందీగా పనిచేస్తూ దినదిన ప్రవర్ధమానమవుతున్నది. నిర్మాణ దశలలో, వ్యూహరచనలో, దానిని అమలులో పెట్టడంలో అది అతి సమర్థవంతంగా, ఖచ్చితంగా వ్యవహరించగలుగుతున్నది. "వర్గశత్రువుల"ను సంహరించి ప్రజల్లో భీభత్సం సృష్టించి రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకోవడం పాత నగ్జలైట్ల విధానం. అక్కడొకరిని ఇక్కడొకరిని చంపి భూస్వాముల్ని ధనికవర్గాలను హడలెత్తించడంలో కొంతవరకు వారు కృతకృత్యులైనారు. కాని వారి వుద్యమానికి, విధానానికి ప్రజల సానుభూతి లేనందువల్ల, ప్రభుత్వం కఠిన చర్యలద్వారా వారిని అణచివేసినందువల్ల, ఏ కొండజాతివారైతే వారికి ఆశ్రయమిచ్చి అండగా వుంటున్నారో వారి సంక్షేమంకోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపడంవల్ల; నగ్జలైట్లలోనే విధాన విభేదాలతో చీలికలు రావడంవల్ల అప్పుడు ఆ పొంగు అణగిపోయింది. ప్రాణభయంతో పెద్దపెద్ద నగరాలకు వలస వెళ్లిన పల్లెటూరు పెద్దస్వాములు ధైర్యం తెచ్చుకొని స్వస్థానాలకు తిరుగా చేరుకున్నారు.

ఇప్పుడు రాష్ట్రంలో వున్న నగ్జలైట్ గ్రూపులలో బలంగా వున్నది, సువ్యవస్థితంగా వున్నది కొండపల్లి సీతారామయ్య నాయకత్వాన వున్నవర్గం, వీరి విధానంలో, వ్యూహంలో పూర్తిగా మార్పు వుంది, వర్గ శత్రువుల సిద్ధాంతాన్నే వీరు వదలివేశారు. తమ ప్రాణాలను హరిస్తున్న పోలీసులను, రాజకీయ వాదులను వీరు తమ శత్రువులుగా భావిస్తున్నారు. పోలీసులను భయభ్రాంతులను చేస్తే తమ ప్రాణాలకు ప్రమాదం వుండదు. సిద్ధాంతపరంగాగాని, మరొకవిధంగాగాని తమకు బద్ధ విరోధులుగా పరిగణిస్తున్న వారిని వీరి హరిస్తే శత్రుశేషంలేకుండా పోతుంది. భూస్వాములు, ధనస్వాములు తదితర ప్రజలలో దీనివల్ల అలజడిగాని కలకలంగాని వ్యతిరేకతగాని అంతగా వుండవు కాబట్టి తమ వ్యూహంలో తొలిదశ సులభంగా నెరవేరిపోతుంది; ఈలోగా తమపార్టీ అన్ని జిల్లాలకు వ్యాపించి బలం పుంజుకొంటుంది. అప్పుడు రెండవదశలో తమ విశ్వరూపాన్ని ప్రదర్శించవచ్చు; తమ లక్ష్యసాధనకు మార్గాన్ని సుగమం చేసుకోవచ్చు. వర్గ శత్రువుల పేరిట కార్యక్రమంలో తామే ఏరి పారవేయబడ్డ పాత నగ్జలైట్ వుద్యమంకంటే, ఆ నాయకులకంటే; ఈ వర్గమే, ఈ నాయకత్వమే అత్యంత ప్రమాదకరమైనదేమోననిపిస్తుంది.

ఏదో భయోత్పాతం కల్గించాలనే, అరాచకం సృష్టించాలనే వుద్దేశ్యం కాకుండా ఎవరు అధికారంలోవున్నా ప్రభుత్వ ఆజ్ఞలను శిరసావహించవలసిన పోలీస్‌వారిని నిలువునా చంపడం దారుణంకాదా? కొన్ని ప్రాంతాల్లో తాము ఏమనుకుంటే అది చెయ్యగలమని, తమ మాటకు మార్గానికి ఎదురులేదని, ప్రభుత్వమంటే తమదేననే అభిప్రాయం ప్రజల్లో గాఢంగా కల్గించడమే వారి లక్ష్యం. ఆ లక్ష్యాన్ని ఇప్పటివరకు వారు విజయవంతంగా నెరవేర్చుకుంటున్నారు.

బూడిదరంగు జాగిలాలు (గ్రే హౌండ్స్) వెయ్యిమందితో ప్రత్యేకంగా కొత్తగా ఒక దళాన్ని ఏర్పాటు చేయడం దీనికి పరిష్కారంకాదు. కొండపల్లి సీతారామయ్యను కోర్కెల జాబితాతో చర్చలకు ఆహ్వానించడంవల్లా ప్రయోజనంలేదు. దోపిడికి, దురాగతాలకు గురియవుతూ, నిత్య దరిద్రంతో అణగారిపోతున్న కొండజాతి ప్రజలకు అన్నివిధాల సహాయం జరగాలి; అన్నివిధాల వారు అభివృద్ధి చెందాలి; ఆర్థికంగా, సాంఘికంగా రాష్ట్రంలోని తక్కిన ప్రాంతాల వారితో సమానస్థాయికి వచ్చి, తమ శ్రేయస్సుకు నగ్జలైట్ల అవసరం లేదనే భావం నమ్మకం వారిలో దృఢంగా నాటుకొనేట్లు చేయాలి! యుద్ధ ప్రాతిపదికపై తక్షణం జరగవలసిన పని అది.

జమీన్‌రైతు

10-6-1938

మోహినీభస్మాసుర షూటింగు

రేపల్లె లొకేషన్‌లో కొండ మీద మోహినీభస్మాసుర షూటింగుకు ఎత్తయిన కొండ ఒకటి సెలక్టు చేశాడు పుల్లయ్యగారు. ఎలుగుబంట్లు, చిరుతపులులు విస్తారంగా వున్నాయి; ఎక్కడం శ్రేయస్కరం కాదన్నారు కోయవాళ్ళు. యాక్టర్లకేమో "తలబ్బ"ను పంపితే భస్మాసురపాత్రధారి వి.వి. సుబ్బారావు స్వయంగా యాక్టు చేస్తానన్నాడు. దిగివస్తుండగా భస్మాసురిడి కాలుజారింది. వగరం, వగరం వదిగజాలు దొర్లాడు. ఒళ్ళంతాదెబ్బలు. మంచిమెడ్కి వారంరోజులకిగాని మళ్లీ లేవకోలేకపోయాడు.

నెల్లూరుముచ్చట్లు

(విసర్జకుడు)

గోత్రెమట్టిగ

గూడూరు ప్లాటుఫారం హోటలు గారూ! అచ్చం గోత్రెమట్టిగే వాడుతున్నారే! ఎండాకాలం చల్లగావుంటుందని దాక్టర్లేమన్నా సలహా ఇచ్చారా?

కొడవలూరు సెక్షనాఫీసరు వింతకోర్కె

ఎండాకాలం వస్తువులు పీక్కుకు అల్లాడుతున్నవి, గుంటలకు నీళ్ళగట్లు మని అడిగితే ధనమూలం ఇదం జగత్తంటున్నారు. వైర్ల కోసరం ఎటూ బల్బుపెడుతున్నాం. వస్త్రం పీక్కుకుగూడా బల్బు పెట్టాల్సిందేనా? ఓ కాంగ్రెస్ గవర్నమెంటూ! నీకేకూడా రాదా యీ దురలవాట్లు మాన్పడానికి?

స్కూలుపుస్తకాలు

టెక్స్ట్‌బుక్‌బోర్డు కమిటి 28 తేది సమావేశమై హైస్కూలు

50 ఏళ్ల క్రితం ఈ వారం

హెడ్మాస్టర్ల సలహాగుడా లేకుండా 20 పుస్తకాలు వెంకట్రామ్ అండ్ కో వారివి పాస్ చేశారు. గోవిందయ్య మొహంతప్పించి దేశాంతరగతుడైనాడు. కమిటీఅంటే అంతా అబ్బాయినాయుడు గారి పెత్తనమే. గత వత్సరమే గబ్బు పట్టి అంతపెద్ద గోవిందరెడ్డి మీదకు గూడా ఈ అపవాదు ప్రాకింది. ఇక ఈ సంవత్సరపు అమ్మకక్కుర్తి వింటే ఏమంటారో? ఈ పాపపుడబ్బుల్లో మా నాయుడుగారి కెంత భాగమో?

జిల్లాబోర్డు ఉపఎన్నికలు

జిల్లా కాంగ్రెసు సివిల్‌బోర్డు వారు సిద్ధగుంటకు కళ్యాణరావుగారిని, కోవూరుకు పోతన్న శేషురెడ్డిగారిని, గూడూరుకు వడుకోలు రంగారెడ్డిగారిని నిర్ణయించారు. కళ్యాణరావుగారు పోటీ లేకుండానే ఎన్నుకోబడ్డారు. గూడూరు సీటుకు రంగారెడ్డి గెలవ్వనే లేదు. అన్ని అధికారాలు ఒక్కరికే వుండడం ప్రజలకు ఇష్టంలేకపోవడం వివరం కాని కాంగ్రెసు ఒక గీటు గీసింది.

కోవూరుసీటు :- ఇది గోపాలరెడ్డి కాళీచేసిన కాంగ్రెసుసీటు. జిల్లా అంతా ఈ కోటను కాచుకోవాలె. దర్పిపోయిన జస్టిసు పార్టీ యిక్కడ తన అభ్యర్థిని నిల్పడానికి ప్రయత్నముంది. జస్టిసుపార్టీ యింకా యిలాటి పనులు చేస్తుంటే మా గాంధిగారితో చెప్పి దెంపలు వాయించవలసి వుంటుంది జాగ్రత్త!

నెల్లూరుకు ప్రధానమంత్రి గారి ఆగమనం

మద్రాసు ప్రభుత్వ ప్రధాన మంత్రిగారు (ముఖ్యమంత్రి) శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు నెల్లూరుకు ఈ 17-7-88 దిన విచ్చేయుదురు. వారు యిచ్చటయుండుట ఒక్కదినము మాత్రమే అగుటవలన నెల్లూరుతప్ప తదితర తాలూకాలకుగాని గ్రామాలకుగాని పోవుటకు వీలులేదు. - కనుపర్తి నారాయణరావు-జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి.

నాయుడుగారిఆశీస్సులే పత్రికనునడిపిస్తున్నాయి!

మొన్న జమీన్‌రైతు రామానాయుడు గారి జయంతిసభ, దాసరికి సత్కారం ఎంతో కన్నులపండువగా జరిగాయి. అశేష ప్రజానీకంతో టౌనుహాలు కిటకిటలాడిపోయినా, అందరూ నిశ్శబ్దంగావుండి సభను జయప్రదం చేయడం ముదావహం. దాసరి పలుకులువింటే పత్రికా నిర్వహణలో కొద్దికాలంలోనే కొండంత అనుభవం సంపాదించాడనిపించింది. జమీన్‌రైతు. ఐదు దశాబ్దాలకు పైబడి నిరాఘాటంగా వెలువడుతూ, నెల్లూరుజిల్లా ప్రజాజీవితానికి అద్దం పడుతున్నది. తొలిరోజుల్లో పత్రికా నిర్వహణలో నాయుడుగారు ఎన్నికష్టాలు పడివుంటారో ఊహాతీతం. వారం వారం పత్రిక తెరవగానే జిల్లాసంఘటనలను ఒక్కమారు కన్నుల ముందు సాక్షాత్కరింపజేస్తూంది జమీన్‌రైతు. జిల్లాలో ప్రముఖుల వివాహమేది జరిగినా జమీన్‌రైతులో పడవలసిందే అందరికీ తెలిసేది ప్రముఖులెవరు కన్నుమూసినా జమీన్‌రైతులో వారి వార్త, ఫోటో పడనిదే వారి పరలోకయాత్ర పరిసమాప్తంకాదు. అంతదాకావాడు త్రిశంకు స్వర్గంలో వున్నట్లేలెక్క.. ఒక్కమాటలో చెప్పవలెనంటే నెల్లూరుజిల్లా ఊపిరి జమీన్‌రైతు. రామానాయుడుగారు స్వర్గస్థులైనా, వారి ఆత్మ, వారి కీర్తికాయం, వారి ఆశీస్సులు ఈ పత్రికను పరోక్షంగా నడుపుతున్నట్లుంది. సామాన్యులు ఆశలుతీర్చుకునే దానికి జీవిస్తే మహాపురుషులు ఆశయసిద్ధికై జీవిస్తారు. ప్రజల ఆశయాలకు ప్రతిబింబంగావుంటూ, నీతికి, నిర్భీతికి పట్టుకొమ్మగా వ్యవహరించినంతకాలం పత్రికకు ఢోకావుండదు. ఈ సందర్భంగా మహాకవి శ్రీశ్రీ గేయానొకదాన్ని గుర్తు చేస్తున్నాను.

"వ్యక్తికి బహువచనం విశ్వరూపమైతే
సమూహానికి సకర్మకం
పరిహద్దులులేని సకల సజ్జనులారా
మనుష్యుడే నా సంగీతం,
మానవుడే నా సందేశం!

—చదలవాడ వెంకటశేషయ్య,
గూడూరు

మైపాడు బస్సు బంగ్లాదాకా నడపాలి

మైపాడు వెళ్ళే చాలా బస్సులను బంగళావరకు నడపకుండా టౌన్ లిమిట్సులోనే ఆపేస్తున్నారు. మరి అక్కడ్నించి సముద్రతీరంవరకూ వెళ్ళాలంటే మూడు కిలోమీటర్లునడవాలి. అదివారాలు, సెలవురోజుల్లో తట్టాబుట్టా, పిల్లాపీచుతో షికారుపోయేవారికి ఇది చాలా ఇబ్బందిగా వుంది. మొన్నీమధ్య మా కుటుంబం పిల్లకాయలతోసహా ఇరవైమందిమి షికారు పోయి ఎర్రటిఎండలో, ఇసుకలో కాళ్ళు కూడకాలిపోతుండే నడవలేక నానా ఇంటాలుపడ్డాము. మాలాగా ఎందరో. కాబట్టి మైపాడు బస్సును బంగ్లావరకూ నడిపితే మాలాంటోళ్లకు సుఖంగావుంటుంది. ఈ సూచన గమనించాలని ఆర్టీసి రెండో డిపో మేనేజరుగార్కి మా విజ్ఞప్తి.

నెల్లూరు —బి. వి. రాఘవరావు.

రఫూర్‌కు నివాళి

నాలుగు దశాబ్దాలపాటు హిందీ సినీసీమలో ఎదురులేని హీరోగా నిలిచి, రకరకాలపాత్రలుధరించి, ప్రేక్షకులను

—కొరవ 6 వ పేజీలో

P పినాకిని రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
అనిలా సినిమాహాలు ప్రక్కన, నెల్లూరు-3 ఫోన్ : 3021 పిపి
1988-89 విద్యాసంవత్సరములో జూనియర్ ఇంటర్ BPc/MPc/MEC/CEC. కోర్సులలో చేరుటకు రు. 15/లు చెల్లించి అప్లికేషన్ ఫారం & ప్రాస్పెక్టస్ పొందవచ్చును.
సీట్లు పరిమితము. Vocational Courses ఆటోమొబైల్స్ ఇంజనీరింగ్ కోర్సు 1 సం॥ అర్హత SSC పాస్. వివరములకు మా ఆఫీసులో వెంటనే సంప్రదించండి.
శ్రీమతి బి. లావణ్య కరస్పాండెంట్

వెూడరన్ హౌస్ అమ్మబడును
నెల్లూరు, దర్గామిట్ట, వెంకటేశ్వర కళ్యాణ మంటపము సమీపములో (మిలిటరీ కాలనిలో) నేషనల్ హైవేస్‌కు 8వ ఇల్లు, షుమారు, 66 అంకణముల స్థలములో 20 అంకణములు రెండు బెడ్‌రూములు, ఎటాచ్‌డ్ బాత్‌రూం విశాలమైన హాలు, వంటగది, సిట్‌అవుట్, మరియు 8 అంకణముల అవుట్‌హౌస్ బాత్‌రూముతోసహా బావి, మోటారు, ఓవర్ హెడ్‌ట్యాంకు, మునిసిపల్ ట్యాప్. అన్నివసతులతో వాస్తు రీత్యా అన్నివిధముల చక్కగా వున్నది వివరములకు
మోహన్ రైతు సెంటరు
పి.వెంగళరావు షాపింగ్ కాంప్లెక్సు
ట్రంకురోడ్డు, నెల్లూరు
ఫోన్ నెం. 6502

మునిసిపల్ నేతలూ- ఏమిటీ యమయాతనలు!

వెల్లూరు మునిసిపల్ ఛేర్మన్ శ్రీ ఎ. రమేష్‌రెడ్డి, వ్యవహారి శ్రీ వి. అనంత రామయ్య ఒక సుదీర్ఘమైన బహిరంగ లేఖ వ్రాశారు అనంతరామయ్యగారు 'వెల్లూరు పౌరసమితి' అధ్యక్షులుకూడాను: ఏమిటి కలతర్వాత ఈ సమితి ప్రస్తావన ఎన్ని సభలు జరిగాయి, ఎన్ని తీర్మానాలు చేసారు, ఎన్ని ఉత్తరాలు వ్రాసారు, ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చారు, ఎన్ని వ్యాసాలు రాసారు, ఎన్ని ఇంటర్వ్యూలు ఇచ్చారు, ఎన్ని ప్రకటనలు ఇచ్చారు, ఎన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసారు, ఎన్ని ఊరేగింపులు జరిపారు, ఎన్ని ధర్నాలు చేసారు, ఎన్ని ఉపవాసాలు చేసారు, ఎన్ని నిరాహార దీక్షలు చేసారు, ఎన్ని ప్రాణత్యాగాలు చేసారు, ఎన్ని ఆత్మార్పణలు చేసారు, ఎన్ని ఆత్మాహుతులు చేసారు, ఎన్ని ఆత్మబలిదానాలు చేసారు, ఎన్ని ఆత్మహత్యలు చేసారు, ఎన్ని ఆత్మగౌరవాలు చంపుకున్నారు, ఎన్ని ఆత్మవంచనలు చేసారు, ఎన్ని ఆత్మీయతలు పంచారు, ఎన్ని ఆత్మీయులను పోగొట్టుకున్నారు, ఎన్ని ఆత్మీయులను సంపాదించారు, ఎన్ని ఆత్మీయులను వదిలించుకున్నారు, ఎన్ని ఆత్మీయులను కలుపుకున్నారు, ఎన్ని ఆత్మీయులను విడదీసారు, ఎన్ని ఆత్మీయులను కలిపారు, ఎన్ని ఆత్మీయులను దూరం చేసారు, ఎన్ని ఆత్మీయులను దగ్గర చేసారు, ఎన్ని ఆత్మీయులను ఏడిపించారు, ఎన్ని ఆత్మీయులను నవ్వించారు, ఎన్ని ఆత్మీయులను బాధపెట్టారు, ఎన్ని ఆత్మీయులను ఓదార్చారు, ఎన్ని ఆత్మీయులను మోసం చేసారు, ఎన్ని ఆత్మీయులను రక్షించారు, ఎన్ని ఆత్మీయులను చంపారు, ఎన్ని ఆత్మీయులను బ్రతికించారు, ఎన్ని ఆత్మీయులను ప్రేమించారు, ఎన్ని ఆత్మీయులను ద్వేషించారు, ఎన్ని ఆత్మీయులను పెళ్ళి చేసుకున్నారు, ఎన్ని ఆత్మీయులను విడాకులు ఇచ్చారు, ఎన్ని ఆత్మీయులను పోషించారు, ఎన్ని ఆత్మీయులను వదిలేసారు, ఎన్ని ఆత్మీయులను చేరదీసారు, ఎన్ని ఆత్మీయులను దూరం పెట్టారు, ఎన్ని ఆత్మీయులను దగ్గరకు తీసుకున్నారు, ఎన్ని ఆత్మీయులను ముద్దాడారు, ఎన్ని ఆత్మీయులను కౌగిలించుకున్నారు, ఎన్ని ఆత్మీయులను ముద్దులాడారు, ఎన్ని ఆత్మీయులను లాలించారు, ఎన్ని ఆత్మీయులను పాలించారు, ఎన్ని ఆత్మీయులను శాసించ



1 2 3 4 5 6 7 8 9 10










11 12 13 14 15 16 17 18

Phone : 4017, 4843

సింహపురి పబ్లిక్ స్కూల్

Recogneised by I C S E - NEW DELHI

నెల్లూరు - 524 001










19 20 21 22 23 24 25 26

Xth CLASS RESULTS - 1988

NO OF CANDIDATES APPEARED	26
DISTINCTION	1
FIRST CLASS	15
HIGH SECOND CLASS	7
SECOND CLASS	3
PASSED	**26**
THIRD CLASS	NIL
FAILURES	NIL

RESULTS 100 o/o CENT PERCENT

Introducing Junior Inter (XI th Class) Senior Inter (12 Class) with Bi. P. C. & M. P. C. Groups from this Academic Year.

M B., B. S. & B. E. Entrance shall be started simultaneously

M. S. RAJU M. A., (Litt) B. Sc.
PRINCIPAL

1) B. Sunilkumar Reddy, 74.2 Distinction 2) B. Sreenivasulu Naidu, 68.4 Ist class 3) M. Thiripal Reddy, 66.2 Ist class 4) Y. V. T. Madhusudan Reddy, 65.6 Ist class 5) D. Srinivasa Rao, 65 6 Ist class 6) C. Syamasundar, 65.2 Ist class 7) N, Dayakar Reddy, 62.8 Ist class 8) R. Krishna chaithanya, 62.8 Ist class 9) G. V. Gopinath, 62 Ist class10) Vr V. Nagaraja 62 Ist class11) P. Supriya Devi, 61 6 Ist class 12) V. Kodanda Raju, 61.4 Ist class 13) P. Anitha, 61.2 Ist class 14) P. Manohar Reddy, 61 Ist class 15) A. Rama Prasad, 61 Ist class 16) K. Madhusudan Rao, 60.8 Ist class 17) A. Mohankrishna kumar, 58,4 High IInd class 18) N. Sreehari, 57.6 High IInd class 19) K. Suryakumari, 57.2 High IInd class 20) P. Mahesh Babu, 56.8 High IInd class 21) S. Sumanth, 56.8 High IInd class 22) K. Sreedhar, 56.4 High IInd class 23) C. Kavitha, 55.2 High IInd class 24) K Sreenivasulu, 54.4 IInd class 25) B. Sreedhar, 50.8 IInd class 26) G. Sree Rupa, 50.4 IInd class

నెల్లూరు ముచ్చట్లు
విశ్వకర్మకుడు

10వ తరగతి ఫలితాల్లో నెల్లూరుకు రెండవర్యాంకు

10వ తరగతి పరీక్ష ఫలితాల్లో స్వామిదాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థి ఎ. కుమార చక్రవర్తి రాష్ట్రంలో రెండవ ర్యాంక్ సంపాదించారు. ఆ అబ్బాయికి 600 మార్కులకు 554 మార్కులు లభించాయి. జిల్లాలో స్టేట్ మూడవ ర్యాంకు నెల్లూరు సెయింట్ జోసఫ్ బాలికల పాఠశాల విద్యార్థిని డి. మాధవికి (548); నాలుగవర్యాంకు కావలి విశ్వభారతి విద్యార్థిని వి.శాంతి (545), నెల్లూరు వి.నగర్ మున్సిపల్ హైస్కూలు విద్యార్థిని సూరి భార్గవి (545)లకు; ఐదవ ర్యాంకు సెయింట్ జోసఫ్ హైస్కూలు విద్యార్థిని కె. విజయలక్ష్మికి (541) లభించాయి. వీరందరికీ మా అభినందనలు.

తుమ్మలపెంట బాలికల ఆశ్రమ పాఠశాల నూటికినూరుశాతం విజయంతో జిల్లాలో మొదటిదిగా రావడం విశేషం.

ఇప్పటివరకు అందిన ఫలితాలు దిగువ ఇస్తున్నాము. బ్రాకెట్లలోనివి ఫస్ట్‌క్లాసులు

స్కూలు	హాజరైన వారు	పాసైన వారు	శాతం
నెల్లూరు టవున్			
సెంట్ జోసఫ్ (ఇంగ్లీషు)	82	80 (72)	98
సెంట్ పీటర్స్ (ఇంగ్లీషు)	17	16 (9)	94
స్వామిదాస్	117	108(90)	92
సెంట్ జోసెఫ్ (గరల్స్)	108	99(73)	92
మోడల్ స్కూల్	122	104(66)	85
సంస్కృత పాఠశాల	22	15 (7)	68
సెంట్ పీటర్స్ (తెలుగు)	144	94 (41)	67
వి.వి.ఎన్.గరల్స్	196	110(54)	56
ఆరెస్సార్	182	88 (41)	49
రంగనాయకులపేట	41	20 (12)	49
వి. ఆర్.సి.	246	106(65)	43
కస్తూరిదేవి	118	49 (28)	42
ఎ.ఎస్.ఆర్.ఎం.	96	27 (12)	28
కావలి టవున్			
విశ్వోదయ (బాలికలు)	95	78(68)	82
విశ్వోదయ (బాలుర)	178	139(81)	78
జి.ప్ర.వ. (బాలుర)	121	33(18)	27
మున్సిపల్ స్కూలు	50	12(8)	24
ఇతర చోట్ల			
తుమ్మలపెంట	26	26(25)	100
కలిగిరి	74	59(17)	80
గండిపాళెం	13	10(3)	77
సోమశిల	65	47(19)	73
సర్వేపల్లి	111	63(14)	57
ఎ. ఎస్. పేట	57	33(4)	54
బుచ్చి జూ. కాలేజి	148	59(19)	41
చింతలపాళెం	48	16(3)	33
బుచ్చి బాలికలు	66	18(3)	28
దామరమడుగు	37	10(5)	27
బ్రాహ్మణక్రాక	48	13(2)	27
వినగల్లు	32	6(3)	19



సింహపురికి గర్వ కారకుడైన చిరంజీవి

పదవ తరగతిలో 554 మార్కులు తెచ్చుకొని రాష్ట్రంలోనే రెండవవాడుగా నెల్లూరుకు కీర్తి తెచ్చిన విద్యార్థి అన్నదాత కుమార చక్రవర్తి.

చక్రవర్తి డాక్టర్ల జంట ఎ. వి. సుబ్రహ్మణ్యం - శ్రీమతి ఉమాసుందరి నోముల పంట; మన అడ్వొకేటు శ్రీ ఎం. మల్లికార్జునరావు దౌహిత్రుడు. స్వామి దాస్ ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థి. ఆ చిరంజీవికి మా శుభాకాంక్షలు; అంత ఉన్నతశ్రేణి పొందిన స్కూలుకు మా అభినందనలు.

చక్కెర ఫ్యాక్టరీ

నామినేషన్లు 14 తేది, ఉపసంహరణ 16 తేది, ఎన్నిక 30 తేది. అధికార కార్యక్రమం ఇదీ.

తెలుగుదేశం అభ్యర్థిగా శ్రీ జెలవాడ ఓబులరెడ్డి పేరు 9 తేదిరాత్రి ఖరారైంది. హైదరాబాదునుండి సిగ్నలకవడు రాలేదు. పా పి రెడ్డి, రాంనారాయణరెడ్డిగార్లను మాట్లాడుకొని తమ సోదరులలో ఎవరో ఒకర్ని అభ్యర్థిగా పెట్టుకోమన్నారట. వివేకానందరెడ్డి వద్దన్నారట; దాంతో ఓబులరెడ్డిపేరు ఖరారైంది. వివేకా వివేకంగానే వ్యవహరించినట్లున్నారు; ఓడే అభ్యర్థిత్వం తనకెందుకనుకున్నారేమో, హాయిగా తప్పుకున్నారు!

ఓబులరెడ్డిగారికి పాపం చాలరోజుల నుండి పదవిపిచ్చి ఎక్కువగావున్నట్లుంది: అది ఈ దెబ్బతో వదలిపోవచ్చు!

సామంతు సుబ్బారెడ్డి ప్రచారంలో ముందు మిగిలారు; ప్రతి సభ్యుణ్ణి కలుసుకున్నారు; ఎవరికి ఎక్కడ ఏమిట నొక్కితే పనిచేస్తుందో ఆ కిటుకులు, ఆ రహస్యాలు అన్నీ ఆకళింపు చేసుకున్నట్లున్నారు. ఎప్పుడు కాలు కిందపెట్టని మేగోటెకూడా ప్రచారానికి దిగారట.: మనం సామంతు గెలుపుకోసమే అనుకోవాలి! సుబ్బారెడ్డికి సంబంధించినంతవరకు ఎన్నిక లాంఛనమే; చక్కెర ఫ్యాక్టరీ సింహాసనం అతనిదే; ఇసుమంతకూడా సందేహంలేదు!

'లాయర్' జన్మదినం

'లాయర్' పత్రిక జన్మదినం 6 తేది ఉపకారాలుతో విద్యుత్‌కారణ లేదన్నంత తికరతికరగా జరిగింది. పత్రికకు సంపాదకుడు ఎల్లాటేరో, ఈ సభకుమాదా అధ్యక్షుడులేరు. దానికి సంగ్రాహకుడైవర్లే దీనికి సంచాలకుడు. శ్రీ తుంగా రాజగోపాలరెడ్డి.

నాయుడుపేట పంచాయతీ అధ్యక్షుడు శ్రీ టి. మునిరత్నం వయస్సులో జమీం రైతుకు మనుమరాలివంటిదైనా స్థాయిలో సమానమైనదన్నారు. 'లాయర్' ప్రజల పత్రిక అని శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి వర్ణించారు. అనాటి సమ్మాన గ్రహీత శ్రీ ఎం. ఎం. కె. మొహిద్దీన్ దేశభక్తుడైన జాతీయ ముస్లింఅని, వివాదరహితుడైన జర్నలిస్టుఅని పరిచయంచేస్తూ, శ్రీ ఎం. మాధవరావు,'పోర్త్ ఎస్టేట్' అంటే ఏమిటి అనికాక పాఠంలోదించి,కాంగ్రెస్‌మీద రెండు అక్షింతలువేసి కూర్చున్నాడు. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' విలేఖరి శ్రీ టి. మధుసూదనరావు సందర్భోచితంగా చక్కని ప్రసంగం చేశాడు. వర్తమాన సమాజానికి బహూకరింపబడిన లాయర్ ఆరు సంపుటాలను అధ్యక్షుడు శ్రీ ఎం. సుందరరామి కృతజ్ఞతతో అందుకొంటూ, వీటివల్ల కస్తూరిదేవి విద్యాలయం స్థలం వ్యవహారం వంటి సంఘటనలు భావితరంవారు తెలుసుకునే వీలుంటుందన్నాడు. గత ఆరేళ్ళలో అదాటి గారికి నెల్లూరులో కనపడిన గొప్ప చారిత్రకాంశం అదొక్కటిగానే వున్నట్లుంది!

ఈ సందర్భంలో జర్నలిస్టు శ్రీ ఎం. ఎం. కె. మొహిద్దీన్ సన్మానింపబడ్డాడు.

నీటిమట్టం

సోమశిల రిజర్వాయరు (3.6.88 తేది)	2.47 టి.ఎం.సి.

క్రిందకు 400 క్యూసెక్కులనీరు వదిలారట.

గండిపాళెం రిజర్వాయరు (10.6.88)	0.950 టిఎంసి
కనిగిరి రిజర్వాయరు ,,	17.3 అ.
నెల్లూరు చెరువు	12.7 అ.

5 తేది సాయంత్రం నెల్లూరుతో జల్లు వర్షంపడింది.

నెల్లూరు బజారు

మొలగొలుకు	పుట్టి	1850.00
ఐ. ఆర్. 20		1800.00
సన్నాలు		1650.00

★

సత్తుపల్లి డి॥ము॥ కోర్టులో

O.S, 104/86.

స్టేటుబ్యాంకు ఆఫ్ హైద్రాబాద్ వ్యవసాయాభివృద్ధిశాఖ సత్తుపల్లి -వాది

పాలెం రాములు మరిద్దరు - ప్రతివాదులు

To, పాలెం రాములు S/o ముత్తయ్య R/o కాకర్లపల్లి.

పై కేసు మొదటి ప్రతివాదికి సమన్లు నిమిత్తం కేసు 20-6-88 తేదీన వాయిదా పడినది. కనుక మొదటి ప్రతివాది పాలెం రాములు 20-6-88 వతేదిన గం 10-30 ని లకు సత్తుపల్లి జిల్లా మునసబు కోర్టులో స్వయముగా గాని వకీలు ద్వారాగాని హాజరై తగుసమాధానము దాఖలు చేసుకొన వచ్చును. లేనియెడల కేసు పరోక్షముగా తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

వి. వి. శివశంకర్ రావు
పిటీషనరు తర్ఫు అడ్వకేటు



నాగినేని వెంకయ్య అస్తమయం

జమీందారీ రైతోద్యమ నాయకులలో ఒకరు, రాష్ట్ర జమీన్‌రైతు సంఘాధ్యక్షుడుగా పనిచేసిన వ్యక్తి, రంగా, రామానాయుడుగార్ల సన్నిహిత సహచరుడు, జమీన్‌రైతు పత్రిక స్థాపనాదినేటివరకు పోషకుడు, రాష్ట్ర గ్రంథాలయ సంఘాధ్యక్షుడు, స్వాతంత్ర్య యోధుడు, మాజీ శాసనసభ్యుడు, అజాతశత్రువుడుఅయిన మాన్యుడు శ్రీ నాగినేని వెంకయ్య (76) 4 తేది గుండెపోటుతో గుంటూరులో హఠాత్తుగా కన్నుమూశారు.

వారి స్వగ్రామం వెంకటగిరి ఎస్టేట్‌లో చేరివుండిన చేమవకొండ (అద్దంకి-ప్రకాశంజిల్లా). వెంకయ్యగారి మరణంతో రాష్ట్రం ఒక నిస్వార్థ నిరుపమాన ప్రజాసేవకుణ్ణి, 'జమీన్‌రైతు' ఒక ఆప్తుణ్ణి కోల్పోయింది. వెంకయ్యగారి కుటుంబానికి మా ప్రగాఢసంతాపం తెలియజేస్తున్నాము.

జనవాణి

(4 వ పేజీ తరవాత)

మెప్పించిన రాజ్‌కపూర్ మరణం చిత్రరంగానికి తీరనిలోటు. ''సంగం''చిత్రాన్ని ఆతరం ప్రేక్షకులు ఎన్నటికీ మరువలేరు. వెండితెరమీద అట్టి మహానటుడు మళ్ళీ కనిపించబోడు; నేటి యువనటులు ఆయన పోకడలను ఆదర్శంగా తీసుకుని మంచిచిత్రాలు తియ్యాలి. అదే ఆయనకు మన నివాళి.

నెల్లూరు —వి. శ్రీనివాసరావు

★

'ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' రష్యానుండి నేరుగా నెల్లూరుకు

ఇంద్రజాలం! మహేంద్రజాలం!

మనస్సుకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని చ్చేది
రోజంతా పడ్డశ్రమ మరిపించేది
స్వప్నలోకంలో విహరింపచేసేది

O. D. ఖన్నా సమర్పించు
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

శ్రీ పి. సి. సర్కార్ [జూనియర్]

అద్భుత ఇంద్రజాల ప్రదర్శన.

శ్రీ పి. పూర్ణచంద్రరావ్ I.P.S.
నెల్లూరు పోలీస్ సూపరింటెండెంట్ గారిచే
10-6-88 తేదిన సా. 7 గం. ప్రారంభం.



10-6-88 తేదినుండి నెల్లూరు శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో ప్రతిరోజూ రాత్రి 7 గం.

రోజుకు ఒక్కప్రదర్శనమాత్రమే! కొద్దిరోజులు మాత్రమే!!

టిక్కెట్లు హాలువద్ద ఉ. 9 నుండి సా. 6 గం.వరకు రిజర్వేషన్లు ఇవ్వబడును

5/- 10/- 20/- 30/-

డోనర్లు : రూ. 100/- 50/-

ప్రముఖులచే! ప్రారంభం — స్థాపితం:1986 ఆశ్చర్యం!!

దేవికన్యకుమారి ఇంగ్లీష్ మీడియం స్కూల్


అడ్మిషన్లు ప్రారంభం 2-6-1988



నాణ్యతలో పేరుపొందిన
కుమార్ పిస్టన్ పంపులు
అత్యధిక మీటరు పొందండి.
అధీకృత డీలర్లు
మూర్తి ఇంజనీరింగ్ కంపెనీ
సుబేదారుపేటరోడ్డు, నెల్లూరు
Phone : 5189

మన గోపాలరెడ్డి సాధించిన మరో ఘన విజయం!

నెల్లూరు - కావేరి ఏ. సి. లో



The largest selling name with the largest range.

Available on D.G.S.&D. Rate Contract

USHA WATER COOLERS

A quality product from SHRIRAM REFRIGERATION IND. LTD.

Sales & Service
Babu Electronics
KAPU STREET
NELLORE
Phone : 4212

ఇల్లు బాడుగకు

నెల్లూరు దర్గామిట్టలోని కామాక్షి థియేటర్, ఇండియన్ ఆయిల్ పెట్రోలు బంకుకు పడమటనున్న ఇల్లు (ఇంటి నంబరు 24/887, పక్కా స్థలం 2500చ.అ.) బాడుగకు ఇవ్వబడును.

వివరములకు:
B. Srinath,
4-15, A. K. Nagar.
(రాజేశ్వరి గుడివెనుక మొదటి వీధి)
NELLORE-4

పొలం అమ్మకం

నెల్లూరు టౌనుకు 10 కి.మీ. దూరము లోనుండి గ్రామంలో సిటీవనకింగం 9 ఎక రములు మాగాణి, మెట్ట భూమి ఆండులో రేకుల ఇల్లు, అమ్మకమునకు సిద్ధ ముగా ఉన్నది.

వివరములకు: Phone-6830
V. Rama Rao
V.R. Trade Links
16/448, A.T. Agraharam
Trunk Road-NELLORE

శుభవార్త

శ్రీ సత్యసాయి అయ్యప్ప
కాఫీ హోటలు
యువ్వబడును
సవరించిన కిన్నబజారు -నెల్లూరు
వివరములకు
కె.వి. సుబ్రమణ్యం
రాజ్యలక్ష్మి హాల్ వద్దాం క్యాపారం
చిన్నబజారు -నెల్లూరు

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు
బ్లూ ప్రింట్లు వగైరాలకు
మీరు ఇవ్వదలచిన మా
ఆటో జెరాక్స్‌నందు
నిర్మల్ సరవరా అందరాయం
చేర్చడినప్పటికీ, తెనకేలకు
సౌకర్యముతో ప్రింట్లు సకాల
ములో పూర్తిచేసి ఇవ్వగలము.

ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురు-నెల్లూరు
గ్రామ్స్: జెరాక్స్ పోన్: 3649

జయంతి

(2వ పేజీ తరువాయి)

ప్యాగితోవివ్యానులో ఈ పోటీయుగంలో, పావకు సంబంధించిన పత్రికారంగంలోకి ప్రవేశించి మూడు నాలుగేళ్లలో ఇంత పత్రికల వడుగునందుకొని, వాటన్నిటి కంటే విశిష్టంగా తన పత్రికను నడుపు తున్న దాసరి నారాయణరావు వ్యక్తిత్వ ప్రతిభ అపారమన్నారాయన. అన్నిటి కంటే వైవిధ్యం ఉదయంలో మనంచూస్తు న్నాం: ఒక ప్రత్యేకతతో ఆ జీ తో పాఠకులను అందిస్తున్నదని. దాసరి నారా యణరావుగారు ఉదయంలో ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం ప్రవేశపెట్టారు. నవ్యరైటి నాయకుడు కొండపల్లి సీతారామయ్యతో ఇంటర్వ్యూ ఆరిపేసాహసం ఈరోజుల్లో ఎవ రికి వుంటుంది: దాన్ని ప్రచురించే గుండె ధైర్యం ఏ సంపాదకుడికి వుంటుంది: అందర్నీ శాంతింపచేసే ఏడుకొండలవాడినే షవరం చేస్తున్న అధికార్లగుట్టు బయట పెట్టాడు: ఇటువంటి ఇన్వెస్టిగేటివ్ జర్న లిజాన్ని 'ఉదయం' కొనసాగించాలి అన్నారు శ్రీరామమూర్తిగారు.

ఈ సభకు అధ్యక్షుడు శ్రీ ఎల్. జనా ర్దనరెడ్డి: నెల్లూరీయులు ఏ దేశంలోవున్నా మాజిల్లా పత్రిక అని జమీన్‌రైతు గురించి ఎంతగర్వంగా చెప్పుకుంటారో, యావదాం ధ్రులు దాసరి నారాయణరావుగారి గురించి కూడా అంతేగొప్పగాచెప్పుకొంటారు.ఆయన స్వయం నిర్మిత ప్రతిభావంతుడు ఆయన ఉదయం నిర్వహణను ఒక సవాల్‌గా తీసు కున్నారు. పత్రికా నిర్వహణలో ఒక నూతన పంథాకు నాందిపల్కారు అన్నారు శ్రీ జనార్దనరెడ్డి.

జర్నలిజంలో కొత్త పోకడలుపోయి, దేశానికి ఒక కొత్త మార్గం చూపించాలన్న తపన, అణగారిన ప్రజానీకపు బ్రతుకు లలో వెలుగులు తేవాలన్న ఆకాంక్షతో నడుస్తున్న 'ఉదయం' దినపత్రికను ప్రతి ఆంధ్రుడూ 'నాపత్రిక' అని భావించి ప్రోత్సహించాలని అభిలషించారు.

ఆహ్వాన పత్రికలో పేరు అచ్చువేయ కున్నా, ప్రత్యేకంగా ఫోనులో పిలవగానే జమీన్‌రైతుపట్ల అభిమానంతో వచ్చిన నిర్మాతల మండలి అధ్యక్షుడు శ్రీ మద్దె మాల సుందరరామరెడ్డి ఈ సభలో ముఖ్య అతిథి. జమీన్‌రైతు, దాసరిల గురించి బాగా సుదీర్ఘ ప్రసంగంచేశారు.

'కర్మబద్ధమైన కసితోడ, కృషితోడ వడుసు దగ్గినట్టి ప్రతిభతోడ కలము బలముతోడ కనకాద్రి సమమైన ఎత్తుఎదిగినట్టి ఉత్తముండు....'

...నిర్మాతృ ప్రవీణులు అయిన దాసరి నారాయణరావుకు ఈ సన్మానమందజేయ డంపాత్రోచితంగా వుందన్నారాయన. పత్రికలపట్ల తన అనురక్తిని ఎంతో హృద్యంగా వర్ణించారు.

దాసరి నారాయణరావుగారి ప్రసంగం ఎంతో ఆవేశపూరితంగా, భావోద్రేకంగా, భావస్ఫోరకంగా సాగింది.

"పత్రికలకంటే ఏమీ తెలియనికోజుల్లో పత్రిక స్థాపించే సాహసంచేశాను. ఈరోజు ఎన్నో పత్రికలుపెట్టిన ఎంతోమందికంటే పత్రికంటే ఏమిటో బాగా అర్థమైంది. నా ముందు పదికోట్లుపెట్టి మరొక ఉదయం పెట్టావాలంటే పారిపోలానుకొన్నా పత్రిక పెట్టను" అని తన కష్టనిష్ఠూరాలను వెళ్ళ బోసుకున్నారు దాసరి.

ప్రజల పత్రికలుగా గుర్తింపుపొందిన పత్రికలుమాత్రమే కలకాలం నిలుస్తాయి; ఒక ఉద్యమస్ఫూర్తితో ప్రారంభించి,ఉద్య మంగా నిర్వహిస్తేనే పత్రికలు చిరంజీవు లౌతాయి. మా 'ఉదయం' ప్రజలకోసం వడుపుతున్న పత్రిక, ఏ ప్రభుత్వం రాజ్యాలేస్తున్నా ప్రజాసమస్యలను ఎత్తి చూపడంలో వెనకాడే ప్రసక్తిలేదు అని ఉద్వేగభరిత స్వరంతో ప్రకటించారు.

ఉదయం స్థాపించినవాటినుండి ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని, రాజకీయ ప్రతినోజూ, ఈరోజు ఉదయం 'ఉదయం' వస్తుందా అని ఆశగా చూస్తానుకుంటా రని, ప్రభుత్వపరంగా జరిగే కుట్రలు, కుతంత్రాలు బయటకు రాగినప్పుడల్లా కొందరు "ఉదయాన్ని నల్లని నలిపివట్ల నలిపివేస్తాం" అని బెదిరిస్తున్నారని,అయితే వర్తక ఉదయం ఆ అకాయసిద్ధికోసం ఎన్నికష్టాలైనా భరించి, ఎన్నటికీ, ప్రజలు ధ్యానికి గొడుగుగా ఉంటుంది తా 'ఉదయం'ను నిర్వహిస్తాను అన్నారు దాసరి.

సభా ప్రారంభంలో శ్రీ ఏ. రాజా రావు జ్యోతిప్రజ్వలన చేసిన గాయనీ గాయ కులు రామనారాయణుడూగారి ప్రసిద్ధగీతం 'మాకొద్దీ జమీందార్ల పోందు'ను ఉత్తేజ పూరితంగా ఆలపించారు. జమీన్‌రైతు మాజీ సహాయసంపాదకుడు శ్రీ వి.గోపాల కృష్ణ దాసరి నారాయణరావును సభకు పరిచయంచేశారు. సంపాదకుడు నెల్లూరు కోటేంద్ర ప్రసాద్ సన్మానపత్రం చది వారు. శ్రీ జక్కా వెంకటేశ్వర్లు రామ నాయుడు స్మృత్యంకంగా పద్యపఠనం చేశారు.

సభలో రఘురాం అనే యువ దాసరి అభిమాని, ఏనుగు తొండాన్ని మించిన పూలమాలను పదిమందితో మోయించి తెచ్చి, నారాయణరావు మెడలో వేశారు. పాపం ఆబరువుకు ఆయన వంగిపోయా రంటే నమ్మండి. ★

సమ్మాన నీరాజనం

డా॥ జె. వి. సుబ్బరాయుడు

దాసరి!
సజీవంగా మ్రోగే జేగంట
మా జమీన్‌రైతు

ఉద్విగ్నంగా పలికి
జాతిని జాగృతంచేసే
వైతాళిక దివ్యశక్తి
మా జమీన్‌రైతు

లలితంగా లాలనగాపాడి
మనస్సును దోచోట్టే
మాతృమూర్తి
మా జమీన్‌రైతు

దాసరీ!
విన్నారా!
మా విక్రమసింహపురీ
నవదైనమ్య ఘంటానాదం
మా జమీన్‌రైతు కంఠం

నిత్య సత్యోదయ
ప్రజల, తమస్సుల చీల్చే
'ఉదయం'
ఆంధ్రుల గళాలలోని
నవనీతం
ఉదయం ధర్మోదయం
కాపిస్తుందనీ
రాజకీయ సుడిగుండాల్లో
కొట్టుమిట్టాడుతున్న
జాతిని
ఉద్ధరిస్తుందనీ
భావిస్తూ
మా జమీన్‌రైతు-కాదు.
మేము-సింహపురి మండలీయులం
మిమ్మల్ని-ఉదయపతిని-
దాసరిని సమ్మానిస్తాం
దాసరిలోని ఉదయాన్ని
సమ్మానిస్తాం
నిజంగా
నేడెంత సుదినం! ★

తన కంఠంలో ఊపిరి వున్నంతవరకు 'ఉదయం' వస్తూనేవుంటుందని చెప్పా రాయన.

ఉదయంలో నష్టాలు నావి, కష్టాలు నా సిబ్బందివి, అందుకే ఈ అవార్డు నాకు కాక నా సిబ్బందికి ఇస్తున్నట్లు భావిస్తు న్నానన్నారు. జమీన్‌రైతుకు వత్తి కా ప్రపంచంలో విశిష్టస్థానంవుంది. ఒకగో లోని ఒక మిత్రునికంటి జమీన్‌రైతుచూసి ప్రపంచంలో ఎక్కడో వున్న వారికికూడా ఈ పత్రిక ఎంత ఆత్మీయంగా మనగల్గు తున్నదో తెలుసుకొని ఆశ్చర్యపడ్డాను. యాభై సంవత్సరాలుగా నిరాఘాటంగా వెలు వరుతున్న జమీన్‌రైతు, మూడేళ్ళ పసి బిడ్డఅయిన ఉదయాన్ని సత్కరించడం; ఎంతో విశ్వాసము, నిష్ఠాగురు అందుకన్న ఈ అవార్డును దానిందుకో గలిగినం సంతోషంగా వుందన్నారాయన.

ఒక మహిళ తో, ఒక వైద్య స్ఫూర్తితో అడినిచిని అరికట్టడానికి పెట్టిన

కవితలు

(4వ పేజీ తరువాయి)

ఎంత వాపోయినా లాభం శూన్యమనితెలిసి మరణించినవారు మరలి రారన్న సత్యమూ తెలిసి

ఎందుకో నిన్ను పులకించిన గుండె
నేడు కృతజ్ఞతతో చెమ్మగిల్లుతోంది
కుడుస్తున్నాయికళ్ళు ఎవరెగని 'బర్సాత్'.

—'రసిక్'

సింహపురి

(4వ పేజీ తరువాయి)

సన...దోమలు కోటానుకోట్లుగా అభివృద్ధి చెందడానికి ఎన్నివసరులు కావాలో, అన్నీ మునిసిపాలిటీలోనే వున్నాయి. ఇవేవీ మీ కమీషనరుకు, హెల్త్‌ఆఫీసరుకు, సిబ్బందికి కన్పించడంలేదా? మీ అందరి కర్తవ్యం పౌరుల ఆరోగ్య పరిరక్షణకాదా? అందుకు మీరేమిచర్యలు తీసుకుంటు న్నారు? మీచపంపే ఫాగింగ్ మెషిన్ వీధుల్లోని దోమలను తండోపతండాలుగా ఇళ్ళలోకి తరుముతున్నది. అవి రాత్రంతా రక్తపిశాచాల్లు మమ్మల్ని కాల్చేస్తున్నాయి.

'నాదుడు నిష్కర్షగా వుంటే, ఖాజీదాస్లు తప్పటడుగులు వేయదు. మునిసిపల్ అధి కారులలో సమర్థులను మీరు కూడగట్టుకుని శక్తిసామర్థ్యాలతో పని చేయించగల్గితే దోమలబాధ తొలగించలేరా? ఏ పట్టణంలో దోమలబాధ వుంటదో, అది శక్తివంతమైన పాలనకు పేరుగా వుంటుంది. మునిసిపల్ పాలనావ్యవస్థ పటిష్ఠంగా వుండేగాని, పట్టణం పరిశుభ్రంగా వుండదు.'

"టౌన్‌లోపిక్షతకట్టినా దూరప్రజలు ఒంకుబు, జెడిపోయిన లారీలు, బస్సులు, కార్లు, ట్రాక్టర్లు, బైజులర్లు, చెత్తగుట్టలు

రాష్ట్రవరివ్ప్రలు, గుడిశెలున్నీ రోడ్లమీద కాలువగట్టమీద వెలుస్తున్నాయి. సిమెం విదాశాలే కన్పూరుచేసిగారెలోనే విశాలమైన రోడ్లు వీధి వర్తకుల దుకాణాలు వెలసి తొలగించడానికి మీ తెం డు కు ఉ న్నా దా?

సర్వశ్రీ సోదగర్ మహబూబ్‌ఖాన్ మునిసిపల్ చైర్మన్‌గావున్నప్పుడు 70 ఏళ్ల వృద్ధుడు, మూడు బస్సులకు యజమాని. ఎన్నో వ్యాపారాలు, పరిశ్రమలు వున్నాయి. సాధారణ పౌరునివలె బస్సెక్కి వెళ్లేవారు. ఆయన నిర్దిష్టసమయ లలో తన ఛాంబర్లో ఆఫీసుకు వచ్చేవారు. అందరికి అందుబాటులోవుండేవారు. ప్రతి రోజూ కమీషనరుని పిల్చించి రోడ్లలో పరిశుభ్రతా కార్యక్రమాలు, ప్రజల సమస్యలు తెలుసుకునేవారు. అందువల్ల పట్టణ పరిశుభ్రత, నిజాయితీ, మంచిపాలనకు ఆదర్శప్రాయమైన ప్రఖ్యాతి, పరిపాలనా దక్షత రెండు మైనలిగింది అనుసరణీయ విషయాలు.

ఒడుకారాయంలో వున్న రమేష్‌రెడ్డి, నీ యవ్వన ఉత్సాహం, ఎన్టీఆర్ ప్రభుత్వ కృషిగా నీ పలుకుబడి, మునిసిపల్ పాల నకు వినియోగించు, టౌన్‌లో పరిశుభ్రత పెరుగుపరచు. ప్రజలకు సిబ్బందిని నడుపు, హైదరాబాద్ యాత్రలు తగ్గించి టౌన్‌లో మకాం పెంచు, మమ్మల్నందరినీ ఈ రాక్షస దోమల బారి నుండి రక్షించు.

ఇదీ అనంత రామయ్య లేఖ. వేరే వ్యాఖ్య ఎందుకు?

చిచ్చరపిడుగులకు సింహపురి బహుమతులు

పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు సింహపురి చిల్డ్రన్స్ అసోసి యేషన్ బహుమతులిస్తుంది. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుంటాయి. మార్కుల లిస్టు వచ్చిన 15 రోజులలోగా వాటి కాపీలను సింహపురి చిల్డ్రన్స్ అసోసి యేషన్, 15/770, జేమ్స్ గార్డెన్, నెల్లూరు-2 చిరునామాకు పంపాలని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు శ్రీ వి. రవీంద్ర కోరుతున్నారు.

సందేశం

జూన్ నెల తిథులు

11 శని ద్వాదశి సా. 4-13 గం.ప.
12 ఆది త్రయోదశి సా. 3.04 ,,
13 సోమ చతుర్దశి సా. 2.56 ,,
14 మంగళ అమావాస్య ప. 1.58 ,,

నిజ జ్యేష్ఠమాసము

15 బుధ పాడ్యమి ప. 2.08 ,,
16 గురు విదియ ప. 2.48 ,,
17 శుక్ర తదియ ప. 3.56 ,,

—స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఎ.

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రూ. 50.00
ఆరునెలలకు	,, 26.00

విడిప్రతి ఒక్కరూపాయి



శ్రీ రామకృష్ణా యాత్రా స్పెషల్ సర్వీస్
7/37 గోపురంవీధి, రంగనాయకులపేట, నెల్లూరు-1
40 రోజుల 45 రోజులు
సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలు
కాశి, గయ, నేపాల్, కేదారనాథ్, బదరీనాథ్ ద్వారకలు, సోమనాథ్, బొంబాయి పండరీపురం వైష్ణవాలయం-జూలై 4 తేదీన నెల్లూరు, తిరుపతినుండి
8 టూరిస్ట్ రైల్వే కారేజీలు బయలుదేరును
—కె. జి. కృష్ణమూర్తి, ఆర్గనైజర్



'రాదీనంబర్ వన్' లో కృష్ణ, రాధ

నట వృక్షాన్ని సృష్టించిన వటవృక్షం కూలిపోయింది!

భారతీయ చలన చిత్రరంగంలో ఒక అధ్యాయం ముగిసింది. హిందీ సినీ వినీలాకాశంలో ఒక ధృవతార రాలిపోయింది. కోట్లాది భారతీయ హృదయాలను తన నటనా చాతుర్యంతో కొల్లగొట్టిన మహానటుడు, భారతీయ చిత్రాలకు అంతర్జాతీయ ఖ్యాతిని సంపాదించిన నటనా ధురంధరుడు రాజ్‌కపూర్ ఇకలేరు.

జీనా యహా, మర్‌నా యహా (ఇక్కడే బతకాలి, ఇక్కడే చావాలి) అని మూడు దశాబ్దాల క్రితం ఆలపించిన రాజ్‌కపూర్ జీవన్మరణాల మధ్య సాధించిన ఖ్యాతి అపూర్వం, అపురూపం, అజరామరం, అనితర సాధ్యం.

నాలుగు దశాబ్దాల ప్రేక్షకులను తన చిత్రాలతో ప్రభావితం చేసిన రాజ్‌కపూర్

రాజ్‌కపూర్‌కు అక్షరాంజలి:

జంధ్యాల భారతి

చిత్రరంగంలో సృజించని శాఖ లేదు. అడుగిడని విభాగం లేదు. ఆయనొక్క గాయకుడు, ఒక నటుడు, ఒక నిర్మాత, ఒక దర్శకుడు.

నటన ఆయనకు వృత్తి కాదు, ప్రవృత్తి కాదు. అదే ఆయన ఊపిరి.

ఆయన వెండితెరపై ప్రేమను పండించగలడు; హాస్యాన్ని ఒలికించగలడు; విషాదాన్ని పలికించగలడు; విషాదాన్ని ప్రదర్శించగలడు.

చిత్రంలో చార్లీ చాప్లిన్ ఆయన ఆదర్శమైతే; ప్రేమానురక్తిలో ఆయన నిజజీవిత హీరోయిన్లు నర్గీస్, వైజయంతిమాల, పద్మిని ఆయనకు స్ఫూర్తి; వీరి ఎదుటనే ఆయన విషాదనటనకు బాట.

ఆయన వంశవృక్షమే ఒక నటవృక్షం.

—తరువాయి 11 వ పేజీలో

వాణిశ్రీ ఇంటిముందు నిర్మాతల క్యూ!

కాంతారావు సొంత చిత్రంలో శరత్‌బాబు పక్కన వాణిశ్రీ నటించబోతోందని తెలియగానే చాలామంది నిర్మాతలు వాణిశ్రీ ఇంటి ముందు క్యూలో నిలుచోసాగారు. కొందరు ఆమెను దృష్టిలో ఉంచుకొని, కథలను సిద్ధం చేసుకున్నారుకూడా. ఆమె అప్పుడే ఒక కన్నడ చిత్రంలో నటించేసింది. జూలై 21 నుండి ప్రారంభమయ్యే శుభోదయా ఆర్ట్ పిక్చర్స్ చిత్రంలో నటించబోతోంది. అబ్బులు రాజేంద్ర ప్రసాద్ నిర్మించే ఈ చిత్రానికి రేలంగి నరసింహారావు దర్శకుడు. ఇది ఆమె అంగీకరించిన రెండవ తెలుగు చిత్రం. ఐతే, కాంతారావు చిత్రంకన్నా ముందుగా ఈ చిత్రం 'షూటింగ్' ప్రారంభం కానుంది. వాణిశ్రీ తెరమరుగవడంతో అమాంతంగా రేట్లు పెంచేసిన కొందరు తారలకు వాణిశ్రీ పునఃప్రవేశం భయాందోళనలు కలిగించేసే యోగముందా" అన్నారు.

తనను చూడడానికి వచ్చిన అంతమంది జనానికి కృష్ణ కృతజ్ఞతగా చేతులూపడం తప్ప మరేం ఇవ్వగలడు?

సత్యనారాయణ చిత్రంలో చిరంజీవి

కోట శ్రీనివాసరావు, గొల్లపూడి మారుతీరావులు బిజీ అవడంతో సత్యనారాయణకు చిత్రాలు తగ్గాయి. అయినా, బాధలేదు. బాగానే డబ్బు సంపాదించారు. నిర్మాత కూడా అయ్యారు. ఈయన రమా ఫిలిమ్స్ బ్యానర్‌లో నిర్మించే చిత్రంలో చిరంజీవి హీరో. ఈయన తమ్ముడు నాగేశ్వరరావు నిర్మాత.

మద్రాసు సినిమా వార్తలు

హీరో కృష్ణ జన్మదిన వేడుకలు

ఊటీలో హీరో కృష్ణ ఓ పెద్ద భవంతి కట్టిస్తున్నాడు. అక్కడ మే 31 న ఆయన పుట్టినరోజు వేడుకలు ఎంతో వైభవోపేతంగా జరిగాయి. ఎన్నో ఊళ్ల నుండి అభిమానులు బస్సుల్లో అంత దూరం వెళ్లి స్వయంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి వచ్చారు. ఈ యాత్రకోసం ఒక్కో అభిమానీ ఎంతో డబ్బు ఖర్చు పెట్టి ఉంటారు. "ఇంత డబ్బు ఖర్చుపెట్టుకుని ఇంత దూరం వచ్చినందువల్ల మీకేం ఒరిగింది?" అని ఒక బస్సులోని కొందర్ని అడిగితే "ఈ విధంగానైనా మాకు ఊటీ చూసే అవకాశం కల్గింది. లేకపోతే మా జీవితంలో ఊటీ చూడడం సహజమే కదా?

"తిరగబడ్డ తెలుగుబిడ్డ" వీడియో విషయమై ప్రభుత్వ యంత్రాంగమా!

తెలుగుదేశం పార్టీ తరపున నిర్మించబడ్డ దేవస్థానం "తిరగబడ్డ తెలుగుబిడ్డ" చిత్రం దొంగ కాసెట్లు తయారయ్యాయేమోనని దర్యాప్తు జరప వలసిందిగా రాష్ట్రంలో జిల్లాలన్నిటిలోని పోలీసు శాఖాధికారులకు ఆదేశాలు పంపబడ్డాయన్న వార్త పలువురిని ఆశ్చర్యచకితుల్ని చేసింది. ఇలా పోలీసు అధికారు

—తరువాయి 11 వ పేజీలో

ప్రేమకథ చాలా చిన్నది- ప్రేక్షకులను మాత్రం చాలాబాగా ఆకట్టుకున్నది!

మురళీ కృష్ణుడు

సమీక్ష : గిద్దలూరు గోపాలరావు

మూసధోరణికి పూర్తిగా దాసిని కాకుండా, కళాత్మకతకు సంపూర్ణ వారసుడవకుండా కాస్తో కూస్తో సంఘజీవితాన్ని, సాంఘిక చైతన్యాన్ని గుర్తుంచుకొని జనరంజకమైన స్థాయిలో సినిమాలను రూపు దిద్దటం భావుకత్వంవున్న కళాకారునికే సాధ్యమవుతుంది. ఈ భావితరంతో క్రమం తప్పకుండా, పట్టు విడవకుండా సినిమాకళను మథించి విలువ కట్టున్న ప్రేక్షకులను ఆకట్టుకున్నారు ఈ అరుదైన ఇద్దరిలో ఆరితేరిన ఈ ఇద్దరూ బాగాగా నిర్మించిన భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి "మురళీకృష్ణుడు" ప్రేక్షకులను ఆకర్షించే ఎత్తుగడలు బాగా ప్రదర్శిస్తున్నారు.

భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ యూనిట్ ఊహాపథంనుంచి దిడిపడ్డ కథ ఈ చిత్రానికి ఆధారం. హీరో, హీరోయిన్, విలన్ ఈ ముగ్గురిమధ్యనలిగిన ఒక చిన్న ప్రేమకథ ఇది. ఈ ప్రేమకథ ఒకచిన్న సస్పెన్సుమీద సాముచేస్తుంది. అదేమిటయ్యా అంటే, ఒకసారి పెళ్ళయిన అమ్మాయిని ఆ విషయం తెలియక, ఒక అబ్బాయి ప్రేమించి పెళ్ళిచేసుకునేందుకు సిద్ధమవుతాడు. ఈ అమ్మాయికి పెళ్ళెలా అయింది, ఎందుకైంది, భర్తకు దూరంగా ఎందుకుంది, ప్రేమించిన అబ్బాయికి తన గతం ఎందుకు చెప్పలేదు, గతం తెలుసుకున్న అబ్బాయి ఆ అమ్మాయిని స్వీకరిస్తాడా లేదా అన్నది సస్పెన్సులో నడుస్తుంది.

ఈ సస్పెన్సుమీద ఆధారపడ్డ చిన్న కథను దర్శకుడు తన పనితనంతో చక్కగా పట్టుకొచ్చారు. సన్నివేశాల అల్లికలోను, దృశ్యాల చిత్రీకరణలోను, పటుత్వం కనుపరచారు.

మురళీకృష్ణుడు (నాగార్జున) శ్రీమంతుడు. ఒక నాటక సమాజంలో నాట్యం నేర్పిస్తున్న కృష్ణవేణిని (రజని) ప్రేమిస్తాడు. పెళ్ళి చేసుకో నిశ్చయించుకుంటాడు. మురళీకృష్ణ తాత (గొల్లపూడి) అవ్వ (షావుకారు జానకి) అందుకు ఆమోదముద్ర వేస్తారు. ఇంతలో పరశురాం (మోహన్‌బాబు) ప్రత్యక్షమై, కృష్ణవేణి తనభార్య అంటాడు. పరశురాం తనను పెళ్ళి చేసుకున్నాడని కృష్ణవేణి అంగీకరించటంతో ప్రేమ ఒక పల్టీ కొట్టుంది. కృష్ణవేణి ఆస్తిని హస్తగతం చేసుకునేందుకు పరశురాం, ఆమెను రాక్షస వివాహం చేసుకున్నాడని, అందుకు అంగీకరించని కృష్ణవేణి తండ్రిని చంపి పరశురాం జైలుకు వెళ్లి తిరిగొచ్చాడని తెలుసుకున్న తర్వాత, "ప్రేమ" కాస్త రటపటాయించి నిటారుగా నిలుస్తుంది. కృష్ణవేణిని అపహరించుక పోతున్న పరశురాంను మురళీకృష్ణుడు హతమార్చి, కృష్ణవేణిని వివాహమాడతాడు. పరశురాం చేతిలో మోసపోయిన మరో అమ్మాయి కన్యాకుమారి పరశురాంను అంతమొందించటంలో సహకరిస్తుంది. ఇదీ కథాంశం.

ఒక విలన్‌పాత్ర తప్ప మిగతా పాత్రలన్నిటిలో సహృదయత కనిపిస్తుంది. అందువల్ల మురళీకృష్ణుని తాత, అవ్వ, కన్యాకుమారి, నాటకబృందంలోని సభ్యుం పాత్రల కొన్నితత్వం బాగా పెరిగింది. అన్నిటికన్నా ఆత్మసౌందర్యంగల పాత్ర మురళీకృష్ణుడు. ప్రతిష్ఠ కోసమనే అభిమానం, అహ్మాయత, ఆదరణలకు ప్రతిరూపం ఆపాత్ర. ఒక కసాయి మనిషి

—తరువాయి 11 వ పేజీలో





పినాకినీతీరం

(2 వ పేజీ కొరవ)

తప్పదు. అయితే ఇప్పుడా అవసరం లేదు. ఎందుకంటే ఇప్పుడు ఆ పని చేయడానికి ఎన్నో ఆధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఇంకా వస్తున్నాయి. ఇప్పుడు ఆ పరికరాలు ఎంత ఖరీదైనా వాటిని కొనడానికి ప్రభుత్వాలు వెనుకాడడం లేదు. ఎందుకంటే ఆ పరికరాలు ఎంత ఖరీదైనా అవి ఇచ్చే ఫలితాలు అంతకంటే ఎన్నో రెట్లు ఎక్కువ. ఇప్పుడు ఆ పరికరాలు ఎంత ఖరీదైనా వాటిని కొనడానికి ప్రభుత్వాలు వెనుకాడడం లేదు. ఎందుకంటే ఆ పరికరాలు ఎంత ఖరీదైనా అవి ఇచ్చే ఫలితాలు అంతకంటే ఎన్నో రెట్లు ఎక్కువ.

నటవృక్షం

(9వ పేజీ తరువాత)

ఆ వృక్షానికి కాండం పృథ్వీరాజ్ కపూర్. దాని శాఖలే రాజ్ కపూర్, షమ్మీకపూర్, శశికపూర్, రణధీర్ కపూర్, రిషికపూర్, రాజీవ్ కపూర్.

1948లో 'ఆగ్' తో ప్రారంభమైన రాజ్ కపూర్ చలనచిత్ర జైత్రయాత్ర 1985లో "రామ్ తేరీ గంగామైలీ" తో పరిసమాప్తమైపోయింది. ఒక అవారా, ఒక సంగం, ఒక బాబీ రాజ్ కపూర్ కీర్తి కిరీటంలో మణిమకుటాలు.

చిత్రరంగంలో ఏ దర్శకుడికీ లేని ఒకే ఒక ప్రత్యేకత రాజ్ కపూర్ చిత్రాలకుంది. 'సత్యం శివం సుందరం'లో జీనత్ అమన్‌ను, 'రామ్ తేరీ గంగామైలీ'లో మందాకినిని అర్ధనగ్నంగా, ముప్పాతిక నగ్నంగా చూపినా దాన్ని అసభ్యత అనడానికి సెన్సార్ వారితో సహా ఎవరూ సాహసించలేరు; దాన్ని ఆయన శృంగార దృష్టి, రసపిపాస, సౌందర్యారాధన అన్నారు. రాజ్ ముందు నోరు తెరవడానికి సెన్సార్ కత్తెర సైతం జంకేది.

రాజ్ కపూర్ చిత్రాలు సంగీత భరితాలు. ఆయన చిత్రాలలో సంగీతానికి పెద్ద పీట కాదు; నవరత్న ఖచిత సింహాసనమే వేశారు. సంగీతంలో తేనెలొలికించారు. మధువులు కురిపించారు ప్రేక్షకులను మైమరపించారు. "మేరేనమ్ కీ గంగా" "హవామె ఉడ్‌తాజాయె" "ఆవారాహూ" "ఓ మెహబూబా" "దోస్త్ దోస్త్ నారహా" "హమ్‌తుమ్ ఏక్ కమరెమె బంద్‌హో" "సత్యం శివం సుందరం" "సున్ సాహిబా సున్" లాంటి ఎన్నో మధుర గీతాలు ఉర్రూతలూగించి ఎవర్‌గ్రీన్‌గా నిలిచి ప్రజాదరణ పొందాయి.

1954లో 'బెహలా'లో నటించిన రాజ్ కపూర్ 1988 జూన్ 2వ తేదీ కోట్లాది అభిమానుల కంట కన్నీరు నింపి, ఇహలోకం నుండి శాశ్వతంగా సెలవు తీసుకుని తరలిపోయారు. ఆయన నిష్క్రమణతో హిందీ చిత్రసీమ ఒక పెద్ద దిక్కును కోల్పోయింది. అది ఇది అంటే! ఎవరూ పూడ్చలేని వెలితి!

★

నేత్రచికిత్స

(4వ పేజీ తరువాత)

దానికి-వ్యవస్థీకృత విధానం అవసరమనే పరిస్థితివల్లను - నేత్రనిధి అనే ఆలోచన ప్రాణం పోసుకుంది.

1945లో, డాక్టర్ ఆర్. టి. పాటో. రాదిప్రసిద్ధ సంఘసేవిక శ్రీమతి ఎయిఓస్టా బ్రెకిన్‌రిడ్జ్ సహాయంతో, న్యూయార్క్‌లో నేత్రనిధిని స్థాపించారు. ప్రపంచంలో ఇది తొలినేత్రనిధి.

ఆతర్వాత - చాలా దేశాల్లో నేత్రనిధుల్ని స్థాపించడం మొదలైంది.

1962 లో - భారతదేశంలో, హైదరాబాద్‌లోని సరోజినిదేవి కంటి వైద్యశాలలో నేత్రనిధి మొట్టమొదట ఏర్పడింది.

భారతదేశంలో - 86 పైగా నేత్రనిధులున్నాయి. ఇవి ఎక్కువగా మహారాష్ట్రలో 9), తమిళనాడులో (7), మధ్య, ఉత్తర ప్రదేశ్‌లలో (6) వున్నాయి.

నెల్లూరుకు దగ్గరలో - మద్రాసులో నేత్రనిధులున్నాయి.

అన్ని వైద్యశాలల్లో నేత్రనిధులు ఏర్పాటు చేయాలని భారతప్రభుత్వం యోచిస్తున్నది.

శ్రీలంక చాలా చిన్నది. కానీ, నేత్రదానంలో చాలా పెద్దది. తన అవసరాలు పోను, అది 67 ఇతరదేశాలకు కళ్ళు అందిస్తున్నది.

కళ్ళను, విమానయాన సంస్థలు ఉచితంగా రవాణాచేస్తాయి.

నేత్రదానం

ప్రపంచంలోని 8వ వంతు అంధులు. భారతీయులే. అసంఖ్య-ఒక కోటి. వీరిలో 20 లక్షలమందికి - నేత్రదానం చూపు నివ్వగలదు.

కార్నియా సక్రమంగా లేక సంభవించే అంధత్వాన్ని-నేత్రదానంతో నయం చెయ్యవచ్చు. మిగత కారణాలవల్ల అంధత్వాన్ని ఇది పనిచెయ్యదు.

పుట్టుకలో, పోషకాహారంలో లోపాలు, కంటిజబ్బులు, ప్రమాదాలువంటి కారణంగా-కార్నియా పనిచెయ్యకపోవడం జరుగుతుంది.

కళ్ళను తొలగించేది-మరణానంతరమే గాని, మరణానికి కొద్ది ముందుకాదు.

మరణించిన 6 గంటలలోపల కళ్ళను తియ్యాలి.

దాత మరణించిన చోటనే అరగంటలో కళ్ళను తీస్తారు.

దాతనుంచి-కనుగుడ్లను తీస్తారు; గ్రహీతలకు- గుడ్లలోని నల్లభాగాల్ని మాత్రం తీసి అమరుస్తారు.

కళ్ళను తీసినా-దాతముఖం మామూలుగానే వుంటుంది; వికృతంగా మారదు.

దాత కళ్ళను - ఇద్దరి కమరుస్తారు. దాతల కొరత- దీనికి కారణం.

మరణానంతరం 72 గంట (3రో) ల లోపల, కళ్ళను, అంధులకమరుస్తారు.

కళ్ళనమర్చే శస్త్రచికిత్సను - కెరటోప్లాస్టి అంటారు. ఇవి - 90 శాతం విజయవంతమౌతున్నాయి.

కళ్లను తొలగించడం, అంధులకివ్వడం-ఉచితం.

నేత్రదానానికి - అన్ని వయసుల్లోని ఆడ, మగ, కళ్ళద్దాలు వాడేవారూ, కంటి ఆపరేషన్‌లు చెయ్యించుకున్న వారూ అర్హులే.

పసిరికలు, కేన్సర్, కుష్టు, అగ్ని, నీటి ప్రమాదాలు, కుక్కకాటు మొదలగు కారణాలతో చనిపోయే-కళ్ళు పనికిరావు.

నేత్రదానం అసలు - ప్రధానంగా కుటుంబసభ్యులమీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి, నేత్ర దానాభిలాషులు-వారికి నచ్చచెప్పడం చాలా అవసరం,

భారతదేశంలో -ఏడాదికి 3 వేల నేత్రదాన శస్త్ర చికిత్సలు జరుగుతుంటే 20 వేల మంది కొత్తగా కలుస్తున్నారు.

హైదరాబాద్‌లోని సరోజినిదేవి కంటి వైద్యశాలకు-ఏటా 8 వేల కళ్లు అవసరం కాగా, జంట నగరాల్లో ఏటా 12 వేల మంది మరణిస్తున్నా - 60 మందిమాత్రమే నేత్రదానం చేస్తున్నారు.

ఒక విశేషాంశం

అంధులుకూడా నేత్రదానం చేయొచ్చు. కార్నియా బాగుండి, కంటికి సంబంధించిన ఇతర భాగాల్లో లోపంవల్ల-కొందరు అంధులుగావుంటారు. అంధులకమర్చేది కార్నియానేకాబట్టి, కార్నియా బాగుండే ఇటువంటి అంధులు-కార్నియా బాగలేని అంధులకు నేత్రదానం చేయొచ్చు.

- తిక్కవరపు సుకుమార రెడ్డి
నెల్లూరు నేత్ర దాతల సంఘం

చిత్రసమీక్ష

(9వ పేజీ తరువాత)

చేతిలో బలైన కృష్ణవేణి జీవితానికి సరికొత్త బ్రతుకును సంతరింపజేసిన గొప్ప ప్రేమ మనసు మురళీకృష్ణది. అందువల్లే ఈ చిత్రానికి "మురళీకృష్ణుడు" అని పేరు పెట్టడం సమంజసమని పిస్తుంది.

చిత్రం చివరన చూపిన పతాక సన్నివేశంలో, గుర్రపు పరుగులు, గుర్రాలు, వాటిమీది మనుషులు తలక్రిందులుగా పడిపోవటం అద్భుతంగా చిత్రీకరించబడింది.

హరికథా కాలక్షేపం అందించే కన్యాకుమారి కొంగు, పొంగు, పూపు, చూపు ప్రేక్షకులను అమెవైపు లాగేస్తాయి, అమె చతుర చప్పుళ్ళు చిలిపిగా సందడిచేస్తాయి.

నాగార్జున ప్రతి సన్నివేశంలో సుస్ఫూర్తితో స్పందించారు. రజని మానసిక సంఘర్షణ చక్కగా వ్యక్తంచేసింది. గొల్లపూడి, షావుకారు జానకి హాస్యానికి కొద్దిగా సహాయపడ్డారు. మోహన్‌బాబు పదగుంభనంతో అదరగొట్టారు.

వెన్నెలకంటి, సి. నారాయణ రెడ్డి వ్రాసిన పాటలన్నీ బాగున్నాయి. మహదేవన్ సంగీతం శ్రావ్యంగావుంది. సంగీతం, పాటలు ఈ చిత్రానికి ఒక వెలుగు "ప్రేమంటే మోసము"—అన్న పాట దాని చిత్రీకరణ రమ్యంగా వున్నాయి, గణేష్‌పాత్రో మాటలు అద్భుతం బాగున్నాయి. కె. యస్. హరి ఫోటోగ్రఫీలో ప్రత్యేకతవుంది. ★

సినిమా

(9వ పేజీ తరువాత)

లకు ఒక చిత్రానికి సంబంధించిన దర్యాప్తు సాగించమనడం, ఇదే తొలిసారి కొన్ని చోట్ల పోలీసులు ఆరా తీయడానికి వచ్చిగా పులు పడుతున్నారని కూడా మరో వార్త. ఆ చిత్రం ఆశించినంత విజయం సాధించకపోయేసరికి దొంగ వీడియో కేసెట్లు తయారయ్యాయేమో అన్న అనుమానంతో ఈ హడావుడి ప్రారంభించబడింది. ★

RAO'S ACADEMICS

Phone : 417.

(an Institution established by Sri Y. V. Chalapathi Rao, former Principal of 20 years standing)-

Vengalrao Nagar - KAVALI - Nellore Dist.

GROUP-I SERVICES OF APPSC

Postal/Classroom coaching for preliminary and Main examination will be given by experienced and competent professors.

Duration of Course ,

Preliminary : 27th June 1988 to 7 th Aug. 1988.

Main : 21st Aug. 1988 to a week before the commencement of examination.

HONORARY ADVISORS

1. Sri R. Dasaradharama Reddy, Former Speaker.
2. Sri S. R. Rama Murthy. I. A. S· (Retd), Former Chief Secretary, Government of Andhra Pradesh.
3. Sri G. Govinda Rao, I.A.S., Former Dy. Secretary, Education Dept.
4. Sri S. Y. Govindarajan, I.A.A.S., Former Accountant General.
5. Sri K. V. V. Subba Raju, Former Director of Higher Education.
6. Prof. P. S. Sastry, M. A., Ph. D., D. Litt , Former Professor of English, Nagpur University.
7. Dr. M. Pattabhirama Reddy, M. A., Ph. D., Former Principal, Jawahar Bharati, Kavali.
8. Dr. S. V. Bhujangaraya Sarma, M. A., D. Litt., Former Principal, Jawahar Bharati, Kavali.
9. Prof. K. N. Rao, Prof. of Botany, Madras.
10. Prof. K. V. Ramana Reddy, Prof. of Politics, Jawahar Bharati, Kavali.
11. Prof. O. M. Gopal Rao, Prof. of English, Jawahar Bharati, Kavali.

For Details ask for prospectus by remitting Rs. 15/-

DIRECTOR.

ప్రభాత్
ఇంగ్లీష్ మీడియం స్కూల్
18/70-1 నెల్లూరు-524001
అడ్మిషన్లు ప్రారంభం 6-6-1988

బిల్డింగు బాడుగకు

నెల్లూరు ... రోడ్డులో వాటర్ టాంకువద్ద నూతనముగా నిర్మించబడిన 12 అంకణముల కట్టుబడిగల బిల్డింగు బాడుగకు ఇవ్వబడును. అన్ని వసతులుకలవు. ఉద్యోగస్తులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

సింధూర ఫాన్సీ & స్టేషనరీ

18/111 బృందావనం-నెల్లూరు

In the Court of the District Judge Cuddapah
I. A. No. 102/88 in
O. P. No. /88

Shaik Allisaheb and another -Petitioner


1. K. V. Manikyam S/o. not known T.M.W. 7659 Goods Vehicle Owner Jhival Kovar Street Periar Nagar, Madras
2. R. Armugam S/o. C. Rajabattar Ambu pattu Vanambadi -Respondents

పరా:- పైనంబరు గల ఐ ఎ లో 1, 2వ రెస్పాండెంట్స్ అయిన మీరు హాజరుపరచుటకుగాను 10-6-88 తేదీన వాయిదా వున్నది. మీరు ఆదినం ఉదయం 10 గంటలకు కోర్టుకు హాజరుకావలయును కానియెడల మిమ్ములను శ్రీ కోర్టువారు ఎక్స్‌పార్టీగా తీర్మానించ బడుదురు. మీకు ఎన్నిసార్లు సమ్మన్సు పంపిన కోర్టుకు హాజరుకాలేదు. మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పైతారీకు అనగా 10-6-88 వ తేదీన 10 గంటలకు కోర్టుకు హాజరు కావలయును, లేనియెడల కోర్టువారు మిమ్ములను ఎక్స్‌పార్టీగా తీర్మానించబడుదురు.

-ఎస్. హరిప్రసాద్. పిటిషనరుతర్ఫు అడ్వకేటు-కడప

రూ. 450/-కే గ్యాస్ స్టౌ

మీరు మెచ్చే అన్ని రకముల గ్యాస్ స్టౌలు మావద్ద సరసమైన ధరలకు లభించును



ప్రభుత్వ ఉత్తరువు:

కొత్త గ్యాస్ కనెక్షన్ తీసికొను సమయంలో వినియోగదారులు గ్యాస్ స్టౌను విధిగా గ్యాస్ డీలర్లవద్దనే కొనవలసిన పనిలేదు. వారి ఇష్టం వచ్చినచోట వారికిష్టమైన స్టౌను ఐ. ఎస్. ఐ. మార్కు వున్నది దాన్ని ఖరీదు చేసుకోవచ్చు.

రెడ్డి & రెడ్డి

ట్రంకు రోడ్డు, నెల్లూరు ఫోన్ 3666

•• ఉత్తరక్రియలు



మా తండ్రిగారు

కల్యాకూరు వెంకటరమణారెడ్డి

గౌరవంకర్ టింబర్ డిపో, జ్యోతి ఫ్యాన్సీస్టోర్స్-నెల్లూరు

25-5-88 తేది బుధవారం స్వర్గస్తులైనారు.
వారికి మా ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తూ-
వారి ఉత్తరక్రియలు .
16-6-88 తేది గురువారం పెద్దకర్మ
నెల్లూరు, బాలాజీనగర్‌లోని మా స్వగృహం
'జ్యోతి నిలయం' నందు జరుగును.
కావున బంధుమిత్రులు తెలియగోరుతాము.
కె.వి. కృష్ణారెడ్డి, కె. వేణుగోపాలురెడ్డి-కుమారులు బి. జయలక్ష్మి-కుమార్తె

భార్య : అంకమ్మ అల్లుడు : బి. దశరథరామిరెడ్డి
కోడళ్ళు : దమయంతమ్మ, పెంచలులక్ష్మమ్మ
బావమరుదులు : వెంకురెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామస్వామిరెడ్డి



•• స్మృత్యంజలి

మాకు మార్గదర్శి,
బంధువులకు, స్నేహితులకు తగు సలహానిచ్చి
వారి అభివృద్ధికి కారకుడై, మంచివాడుగా
అందరి మన్ననలను పొందిన

పూండ్ల చెంచురెడ్డిగారు

27-5-88 తేదిన మాకు దూరమై
పరమాత్మకు చేరువైనాడు. భగవంతుడు
వారి ఆత్మకు చిరశాంతి కలుగజేయాలని ప్రార్థిస్తూ.

నెల్లూరు

నెల్లూరు దశరథరామిరెడ్డి

Edited, Printed & Published by N Dolendra Prasad at the ZaminRyot Press, Nellore-524001